క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చౌరాస్త నుంచి పాత బస్టాండ్ వరకు 33కేవీ లైన్ టవర్స్‌కు లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పట్టణంలోని చర్చి, గాంధీపార్కు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, పాత బస్టాండ్, ఆర్‌బీనగర్, పల్స్ ఆస్పత్రి వీధి, వినాయక చౌరస్తా, వీరభద్ర షాపింగ్ మాల్, హన్మాన్‌వాడ, సంజీవనగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాలలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి సహకరించాలని కోరారు.

క్రీడాకారులకు అభినందనలు



అభినందిస్తున్న ధనుంజనేయులు

భువనగిరి : రాష్ట్ర స్థాయి అండర్ –14 హాకీ పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన క్రీడాకారులు రాజబోయిన మణి, మణికుమార్, పార్థసారథి, మనీష్‌రెడ్డిలను మంగళవారం స్థానిక జిల్లా యువజన క్రీడల అభివృద్ధి శాఖ అధికారి ధనుంజనేయులు అభినందించారు. కార్యక్రమంలో కోచ్ మురళీ ఉన్నారు.

రథయాత్రకు ఘన స్వాగతం



రథయాత్రకు స్వాగతం పలుకుతున్న భక్తులు

మోత్కూరు : తెలంగాణ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఎర్రవరం లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన హిందూ చైతన్య రథయాత్ర మంగళవారం రాత్రి మోత్కూరుకు చేరుకుంది. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రథ యాత్ర జిల్లా ప్రముఖ్ దత్తాత్రేయ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహ రెడ్డి, రాంబోజు మహేందర్,చేకూరి మల్లేషం, సజ్జనం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రాబోధిక, సేవాకాలం, నూతందారిచాత్మర, మహానివేదన, విశ్వక్సేన పూజా, ఋత్విక్‌కరణం, రక్షాబంధనం, అంకురార్పణ, నివేదన, తీర్థ ప్రసాద వితరణ మొదలగు పూజా కార్యక్రమాలు వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేదం పండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు



సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి చలివేదుల వెంకట రామకృష్ణ శర్మ వేదమంత్రోచ్ఛరణలో సత్యనారాయణ వ్రతాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. నెమిల కేదారి నర్సమ్మ దంపతుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్, భక్తులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెల్లెల పెంటయ్య అన్నారు. మంగళవారం జాయింట్ ఫ్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్‌యూనియన్ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, విజయభాస్కర్, బోయిని ఆనంద్, హన్మంత్, బావండ్లపల్లి బా లరాజు, లెనిన్, బోళ్ల వెంకన్న, రాము, ఎల్లయ్య, గుండాల ప్రసాద్, రాసాల రమేష్ , నరసింహ, కుమారస్వామి పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఎం

మోటకొండూర్: మండలంలోని మాటూర్ గ్రామంలో మంగళవారం ఇంటింటికీ సీపీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, వడ్డెబోయిన మహేందర్, భైరపాక సర్వయ్య, మాతయ్య, సత్త య్య, ఇస్తారి, ఉప్పలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

భువనగిరి : జిల్లా కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృత్తి నైపుణ్యాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజనేయులు, శిక్షణ కేంద్రం ఇన్‌చార్జ్ జానకిరాములు, యువజన సంఘం నాయకులు కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లేశం,ఏలే చంద్రశేఖర్, చందా మహేందర్ గుప్తా, కర్నాటి ధనుంజయ్య, పోతంశెట్టి రవీందర్, వట్టిపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, శ్యాంసుందర్ రెడ్డి, అచ్చయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, జగన్మోహన్‌రెడ్డి,మాధురి, కపిల్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ప్రజా పర్యవేక్షణ కమిటీ, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఎండీ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కసుకుంట్ల శ్రీరేఖ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత్నక్ ప్రమోద్ కుమార్, బట్టు రామచంద్రయ్య, అతహర్, బుగ్గ మైసయ్య, గణేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు ఎం. రాజారెడి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిరికొండ నర్సింహారావు, అచ్చయ్య, రాధారాణి, సో మిరెడ్డి, బ్రహ్మచారి, అనిత, రమాదేవి, అంజయ్య, కృష్ణ, ఉపేందర్ పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకోవాలి

మోత్కూరు : రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పోతాయిగడ్డ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, లక్ష్మీనర్సింహ రెడ్డి, మందుల సురేష్, మెంట సురేష్, మెంట నాగేష్, కూరెళ్ల శ్రీరాములు, సత్యనారాయణ, మల్లారెడ్డి, ఎండీ.సమీర్, కౌన్సిలర్లు వెంకన్న, వనం స్వామి పాల్గొన్నారు.



భువనగిరి : అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు



మోత్కూరు : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



మోటకొండూర్: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



బొమ్మలరామారం : ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బందెల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి భాస్కర్, కూరెళ్ల మహేష్, కూరెళ్ల సందీప్, ప్రవీణ్, సునీల్ పాల్గొన్నారు.

బీబీనగర్:మండలంలోని గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిరూప, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పావని, స్రవంతి, ప్రతిభ, శివప్రియ, శిరీష పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం స్వామి, బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, ధనయ్య, శ్రీను, నర్సింగ్‌రావు, శంకరయ్య, రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, గాయత్రీ పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయులు పడమటి మురళీధర్‌రెడ్డి, కొంతం భిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, బీముడి కవిత, పవన్ కుమార్, సాయిని యాదగిరి పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

రామన్నపేట : రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎస్.శిరీష అన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురష్కరించుకుని న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఉయ్యాల హన్మంత్, బాసరాజు అశోక్‌కుమార్, మామిడి వెంకట్‌రెడ్డి, యాదాసు యాదయ్య, స్వామి, సూపరింటెండెంట్ బాలగోని శివరాజు, మధులిక పాల్గొన్నారు. రామన్నపేట ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో, కక్కిరేణి గ్రామంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ బి.సంజీవ, అధ్యాపకులు ప్రసూనాదేవి, నిర్మల, రాజేశ్వరి, కవిత, ఉమారాణి, కరుణ, పున్నారావు, వెంకట్‌రెడ్డి, కిరణ్, నర్సింహారావు, అశోక్, శ్రీకాంత్, నగేష్, ఉపేందర్, జానయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగంతోనే అందరికీ సమాన హక్కులు

భువనగిరి క్రైం : భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవం, సమావిధన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జిల్లా న్యాయసేవధికార సంస్థ కార్యదర్శి మాధవిలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బురి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ప్రతిజ్ఞ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి శిరీష, న్యాయవాదులు



ఆత్మకూరు(ఎం)లో..



భువనగిరి : బీజేపీ ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో రాజ్యాంగంపై ప్ర తిజ్ఞ చేశారు. ఆత్మకూరు(ఎం), కూరెల్ల, తుక్కాపురంలో ఉపాధి హామీ పనుల జాతరను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ రా ములు నాయక్, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, పీఆర్ ఏఈ సునిత, ఏపీఓ రమేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజగోపాల్, బైరె డ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆచంట భాగ్యశ్రీ, భవాని, సుధారాణి, అండాలు, రాజశేఖర్‌రెడ్డి, విశ్వరూపం, మ ల్లే శం, శ్రావణ్‌కుమార్, ఫరూక్, రేణుక పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, జ్ఞాన ప్రకాష్ రెడ్డి, పంచాతీ కార్యదర్శులు భాను,నాయకులు మైలారం జంగయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

యాదగిరిగుట్ట: జనవరి 19న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల మహా గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ మాదిగ, జిల్లా ఇన్‌చార్జ్ కూరెళ్ల రమేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహా గర్జనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, యువ సేవ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొంపల్లి భాస్కర్, బొట్ల అనిల్, కార్యదర్శి కలకుంట్ల రమేష్, మండలాల అధ్యక్షులు వడ్లకొండ శ్రీకాంత్, రవి, బైరపాక సురేష్, శ్రీను, బందెల శ్రీను, యాదగిరి, కుమారస్వామి పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాల పరిరక్షణ అందరి బాధ్యత



బహుమతులతో విద్యార్థులు

భువనగిరి : చారిత్రక కట్టడాల పరిరక్షణ అందరి బాధ్యత అనిఙ హెరిటేజీ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి అన్నారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం భువనగిరి ఖిలాపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పురాతన కట్టడాల ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత నేటితరంపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ ఉప సంచాలకులు నాగలక్ష్మి, పర్వతారోహకురాలు పడమటి అన్విత‌రెడ్డి, జంపాల అంజయ్య,డిడ్డి బాలాజీ, ఉపాధ్యాయులు శ్రీధర్, శ్యాం, జ్ఞానేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయంలో డీఈఓ శ్యామలకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు, చంద్రమౌళి, కార్మికులు అంజమ్మ, సాలమ్మ, లక్ష్మి, కవిత, లలిత, జయమ్మ, వెంకటమ్మ, యాదమ్మ, రమాదేవి, వసంత తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే

బీబీనగర్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించనున్న సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, డీఈ సుదర్శన్‌రెడ్డి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పింగళిరెడ్డి, శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, అజనేయులుగౌడ్, నరేంధర్ రెడ్డి, బాల్‌రెడ్డి, అచ్చయ్యగౌడ్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయిస్తా

- ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేయించి మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగు నీరందించి సస్యశ్యామలం చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అంతకు ముందు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్ రాజ్యాంగ పీఠికలోని అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య, తహసీల్దార్ డి.రాం ప్రసాద్, డిప్యూటీ ఈఈ మంగులాల్, ఎంపీడీఓ డి.బాలాజీ, మండల వ్యవసాయ అధికారి వద్దేమాను కీర్తి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

అడ్డగూడూరు : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు, రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు చిత్తలూరి సోమన్న, బాలెంల పరుశురామరులు, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ గ్రా మశాఖ అధ్యక్షుడు పరుశురాములు, మండల స్పెషల్ అఫీసర్ కృష్ణ, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, డీఈ మగునాయక్ , అడిషనల్ డీఆర్‌డీఏ సురేష్, పంచాయతీ రాజ్ ఏఈ మల్లేశం, నాయకులు బాలెంల జనార్దన్, వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

రజకులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : రజకులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు బాతరాజు దశరథ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పొందుపరిచిన రజకులకు రూ: 10 లక్షల ఆర్థిక సహకార పథకం, ప్రతి జిల్లాకు రూ.10 కోట్లతో మోడ్రన్ లాండ్రీలు ఏర్పాట్లకు చేస్తామన్నారు. రజకులు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు వడ్డెమాను బాలరాజు,అవనిగంటి స్వామి, బొడ్డుపల్లి మైసయ్య, ఎలిమినేటి నగేష్ , నాగపురి శ్రీనివాస్, వడ్డేమాను రవి, బొడ్డుపల్లి సతీష్, ముదిగొండ కృష్ణ, మెతుకు అంజయ్య, పొన్న ఉప్పలయ్య, లింగస్వామి, దాల్షీరాం యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం



విరాళం అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్

మోటకొండూర్: మండలంలో శశిధర్‌రెడ్డి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంది ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం కంది శశిధర్‌రెడ్డి 7వ వర్ధంతిని పురస్కరించుకుని ఉన్నత పాఠశాలకు రూ. 10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ కంది చంద్రకళ వెంకట్‌రాంరెడ్డి, మల్లేశం, రాజగోపాల్, శ్రావణ్‌కుమార్, విశ్వరూపం తదితరులు ఉన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని ఖాజీపేట్ నుంచి జలాల్‌పూర్ గ్రామం వరకు రూ.11.30 కోట్లతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మలరామారం మండలాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడుతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి కేటీఆర్‌కు మతి భ్రమించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ బాల ప్రసాద్, డీఈఈ బిల్యా నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ రాజ త్రివిక్రమ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, ఏఈ భరత్, ఏపీఓ శ్రీలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మోకు మధుసూదన్ రెడ్డి, రామిడి జంగారెడ్డి, ధనావత్ సునీత, జితేందర్ రెడ్డి, రాజేశ్వర్, రామస్వామి, గోలిపల్లి కృష్ణారెడ్డి, జూపల్లి లింగం, యావపూర్ రాజునాయక్, శ్రీకాంత్, శ్రీహరి నాయక్, బాసారం బాబు,మోహన్ నాయక్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసాయిపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామంలోని కొండలమ్మ ఆలయానికి సీసీ రోడ్డును ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీడీఓ నవీన్ కుమార్, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాజాపేట : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల కోసం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు సిలివేరు బాలరాజు గౌడ్, నాయకులు పెంటయ్య గౌడ్, శ్రవణ్, రాంరెడ్డి, యాదేష్, రామచంద్రం, రమేష్, పోచయ్య, గణేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సర్వేకు ప్రజలు సహకరించాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో 98శాతం సర్వే పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సర్వే 100 శాతం పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. సర్వేలో వివరాలు నమోదు చేసుకోని కుటుంబాలు వారు 9959297575 నంబర్‌ను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

రామన్నపేట : వివిధ కారణాలలలతో సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేయించుకోని వారు తమ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి నమోదు చేయించుకోవాలని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 96శాతం సర్వే పూర్తయిందని తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

రాజాపేట : మండలంలోని సింగారం, రాజాపేట, పాముకుంట గ్రామాల్లో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు, ప్రభుత్వ పథకాలపై ఆట, పాటల ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీమ్ లీడర్ ఎర్ర చరణ్, సభ్యులు సుడి లావణ్య, మందుల కృష్ణ, ఎండీ జాంగీర్, కొల్లపల్లి కిట్టు, తాటిపాముల శంకర్, ఉప్పల శంకరయ్య, భూపతి, సిద్దు, పన్నీరు కనకరాజు పాల్గొన్నారు.

బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం పరిపాలన అధికారి జగన్మోహన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

సంస్థాన్ నారాయణపురం : లంబాబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన చలో రాజ్‌భవన్‌కు తరలివెళ్లకుండా మంగళవారం స్థానిక గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలంధర్ నాయక్, మండల అధ్యక్షుడు కొర్ర దేవా, జరుపుల జగన్ తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలు

రామన్నపేట : మండలవ్యాప్తంగా మంగళవారం ప్రజాపాలనా–ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిరిపురంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బి.గాలయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, తుంగ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: భారత రాజ్యాంగం పై బాల్యం నుంచే అవగాహన పెంచుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు జిట్టా భాస్కర్ రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యులు ఎర్ర శివరాజ్, జిల్లా కో ఆర్డీనేటర్ కోడారి వెంకటేష్, జవహర్ బాల్ అన్నారు. మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ సంవిధాన్ దివస్‌ను మంగళవారం నిర్వహించారు.

గంజి భాస్కర్‌కు పరామర్శ



రామన్నపేట : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకుడు గంజి భాస్కర్‌ను మంగళవారం టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ పరామర్శించారు. ఆయనవెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవిందర్‌రెడ్డి మాజీ గ్రామశాఖ అధ్యక్షులు దొమ్మాటి లింగారెడ్డి, పోషబోయిన పరమేష, గ్రామశాఖ కార్యదర్శి నిమ్మల మధు, గంజి నర్సింహ, సాగర్ల సైదులు, మిర్యాల సైదులు, మిర్యాల వెంకటేష్, పున్న దామోదర్, ఆవనగంటి శ్రీశైలం, కరెకంటి వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



దర్శనం వెంకన్న



సత్యనారాయణ

మోత్కూరు : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్ డిమాండ్ చేశారు. మోత్కూరు మండల కేంద్రంలో ఆ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం మండల మహా సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పీఆర్సీని విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం యూటీఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దర్శనం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఎన్నారం సత్తయ్య, కోశాధికారిగా మాతంగి అశోక్, ఉపాధ్యక్షుడిగా దడిపల్లి శ్రీనివాస్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా తొర్ర ఉప్పలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహా సభలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి, నాయకులు గుండా మల్లేషం, ముక్కాముల లింగమల్లు, దరావత్ తిరుపతి, మొలకల వెంకటేశ్వర్లు, ఎన్నారం ఉమేష్‌చంద్ర పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా రాజ్ కుమార్, శివ నారాయణ, ఉపాధ్యక్షుడిగా సేవ, మహిళ ఉపాధ్యక్షురాలిగా జయలక్ష్మి, కోశాధికారిగా బాలరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్లయాదయ్య, జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేష్, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ జి.వీ రమణరావు, సిద్దులు, సుదర్శన్ రెడ్డి, డీ.వి ఋషి, నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.